THE ANDHRAPATRIKA-MADRAS.

ఆంధ్రపత్రిక

3। 8 3। 6

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 156 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శనివారం 6-9-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

గైర్‌ముల్కీ ప్రతికూలాందోళన విరమణకు విద్యార్థుల నిర్ణయం

కాశ్మీర్ సమస్య: గ్రాహం కొత్త ప్రతిపాదనలు

భారత, పాకిస్తాన్ ప్రతినిధులతో మధ్యవర్తి దీర్ఘ సంప్రతింపులు

జెనీవా, సెప్టెంబరు 4: కాశ్మీర్ సమస్యను గురించి ఐక్యరాజ్యసమితి మధ్యవర్తి డా॥ ఫ్రాంక్ గ్రాహం ఈవేళ ఇండియా పాకిస్తాన్‌ల విదేశాంగ మంత్రులతో నిర్విరామంగా సంప్రతింపులు జరిపాడు; గ్రాహం ముందు పాకిస్తాన్ విదేశాంగమంత్రి జఫ్రుల్లాఖాన్‌తో 90 నిమిషాలు సమావేశం అయినాడు. తర్వాత గ్రాహం సలహాదారులకు గోపాలస్వామి అయ్యంగారి సలహా దారులకు మధ్యగా సంప్రతింపులు జరిగాయి. అతిర్వాతి భోజనానంతరం డా॥ గ్రాహం ఇండియా పాకిస్తాన్ ప్రతినిధి వర్గాల నాయకులకు కొన్ని కొత్త ప్రతిపాదనలు అందజేసినట్లు తెలుస్తున్నది.

యుద్ధవిరమణ సరిహద్దుకు ఈవల ఆవల ఎంత సైన్యాన్ని అట్టేవుండనివ్వవచ్చును అన్నదాన్ని గురించీ జనవాక్య నిర్ధారకుణ్ణి ఎప్పుడు నియమించాలి అన్న విషయాన్ని గురించి తాను లోగడ చేసిన ప్రతిపాదనకు డా॥ గ్రాహం ఇప్పుడు ఏవో కొన్ని మార్పులు సూచించినట్లు తెలుస్తున్నది. ... గ్రాహం గోపాలస్వామి అయ్యంగారితో 2 గంటలసేపు చర్చలు జరిపాడు.

సాయంత్రం డా॥ గ్రాహం ప్రధాన కార్యదర్శి మాలిక్ జఫ్రుల్లాఖాన్‌తో సమాలోచనలు జరిపాడు.

రేపు ఉభయదేశాల ప్రతినిధులు సర్వసభ్య సమావేశం జరుపుతారో లేదో తెలియదు. కాని నేటి కొత్త ప్రతిపాదనలను చర్చించే నిమిత్తం ఉభయపక్షాల తరఫున సలహాదార్ల సమావేశం కావచ్చు.

బాలికా పాఠశాలల్లో అంగ రాగాల నిషేధం

హైదరాబాద్ అంతటా ప్రశాంత పరిస్థితి

విధ్వంసక శక్తులకు సంస్థానంలో ఒక 'అజ్ఞాత' సంస్థ ప్రోత్సాహం

సికిందరాబాదు, సెప్టెంబరు 4: సంఘ విద్రోహులు దీని నొక అవకాశంగా తీసుకొని శాంతియుతమైన ఆందోళనను దౌర్జన్య ధోరణికి దించారనిచెప్పి, సికిందరాబాద్ విద్యార్థులు గైర్‌ముల్కీ ఆందోళనను విరమించుకొన్నారు.

సికిందరాబాదులో అమలు నందున్న కర్ఫ్యూ ఈ ఉదయం తీసివేశారు. నగరం ప్రశాంతంగా ఉంది. 144 సెక్షను మాత్రం ఇంకా అమలులోఉంది. హైదరాబాదులో కర్ఫ్యూ ఇంకా అట్లే ఉన్నదనీ, కాని నగరం ప్రశాంతంగానే ఉన్నదనీ తొలివార్తలు. నిన్నరాత్రి ఏలాటి దుస్సంఘటనలూ జరగలేదు.

నిన్నా మొన్నా హైదరాబాదులో జరిగిన అల్లరులు జనకాలర బాకోర్ల యొక్క, ఆజాద్ హైదరాబాదీయుల యొక్క, పాకిస్తాన్ అభిమాన శక్తుల యొక్క చేయిచాటుగా ఉండి పనిచేసిందని అభిజ్ఞవర్గాలవల్ల ఇవాళ తెలియ వచ్చింది.

... స్థానిక ప్రజల కష్టనిష్ఠురాలను అవకాశంగా పట్టుకొని ఇతర రాష్ట్రాలకు చెందిన భారతీయుల పట్ల విద్వేషాలు రెచ్చగొట్టబూను కొన్నారు.

నిన్నటిదినం ఉస్మానియా ఆస్పత్రివద్ద దౌర్జన్య చర్యలు చేసిన అల్లరి మూకకు నాయకత్వం వహించి నడిపించింది ఇద్దరు పాకిస్తాన్ గూఢచారులని తెలిసింది. పోలీసులు వారి కోసం

(2 వ పేజీ చూడుడు)

భువనగిరిలో కాంగ్రెసుకు ఘన విజయం

—(o)—

ఉపఎన్నికలో ఫ్రంటు అభ్యర్థి ఫ్రాఫ్ ఓటమి

హైదరాబాద్, సెప్టెంబరు 4:- సంస్థాన శాసనసభకు భువనగిరి నియోజకవర్గంనుంచి జరిగిన ఉపఎన్నికల్లో ముప్పేట పోటీకి తట్టుకొని, 316 వోట్ల మెజారిటీతో కాంగ్రెసు ఘనవిజయం సంపాదించింది. పీపిల్సు డెమోక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థి గోవిందదాసు ఫ్రాఫ్‌గారు ఓడిపోయారు.

కాంగ్రెసు అభ్యర్థి రామలింగంగారికి 12,116 వోట్లు ఫ్రంటు అభ్యర్థికి 11,800 వోట్లు, సోషలిస్టు అభ్యర్థి చండి జగన్నాథంగారికి 1800 వోట్లు వచ్చాయి. జగన్నాథంగారు ధరావత్తు కోలుపోయారు.

తృతీయప్రపంచయుద్ధానికి అమెరికా దగ్గరగా వుంది

ప్రమాదంనుండి బయటపడేందుకు ఐసెన్ హోవర్ దశసూత్ర ప్రణాళిక

ఫిలడల్ఫియా, సెప్టెంబరు 5: రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థి జనరల్ ఐజన్ హోవర్ నేడు అమెరికా అనుసరించవలసిన మార్గం అంటూ ఒక పది సూత్రాలతో కూడిన ప్రణాళికను ఒకదాన్ని సూచించారు. ప్రస్తుతం అమెరికా మూడో ప్రపంచ యుద్ధానికి అతి సన్నిహితంగా వున్నది గనుక ఈ మార్గాన్ని అనుసరించడం యోగ్యం అని ఆయన అన్నారు.

అమెరికాలో ఈప్రాంతంలో తన తరఫు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్న సందర్భంలో ఆయన ఈవిషయాన్ని వ్యక్తంచేసారు. రెండో ప్రపంచయుద్ధంముగిసి ఏడుసంవత్సరాలైంది. అయితే ఈవిడు సంవత్సరాల్లోను మనదేశం ప్రభుత్వం చేసిన అనేక తప్పులకు కారణంగా మరో యుద్ధం దగ్గరకువచ్చిందా అనిపిస్తున్నది. ఇది నేను ఇంకోపార్టీకి చెందిన ...

అమెరికా అనుసరించవలసిన విదేశాంగవిధానాన్ని గూర్చి మాట్లాడుతూ అమెరికా ప్రజలు యుద్ధాన్ని వాంఛించేవారు కాదని ఆయన స్పష్టం చేసారు. ఈఅణుయుగంలో కొత్త కొత్త ఆయుధాలు సృష్టిఅవుతున్న ఈ

(2-వ పేజీ చూడుడు).

'వేతనాలవృద్ధికి ఆందోళన చేయరాదు'

బ్రిటిష్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు తీర్మానం

మార్గేట్, సెప్టెంబరు 4: ప్రస్తుతం బ్రిటన్ ఆర్థికంగా చాలా దుస్థితిలో వున్న కారణంచేత, వేతనాలను ఎక్కువగా పెంచమని ఆందోళన చేయటం తగదనీ, బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఈ వేళ తీర్మానించింది. తీర్మానానికి అనుకూలంగా 6,856,000 వోట్లు, వ్యతిరేకంగా 504,000 వోట్లు వచ్చాయి వేతనాలను పెంచమని అడిగే విషయంలో మొహమాటాలు అనవసరం అనీ, వేతనాభివృద్ధికోసం తీవ్రంగా ఆందోళన సాగించవలసిందేననీ అంటూ కమ్యూనిస్టుల కంట్రోలు క్రిందవున్న ఎలక్ట్రికల్ ట్రేడ్ యూనియన్ ప్రతిపాదించిన తీర్మానం వీగిపోయింది.

నూనెతగాదా పరిష్కారానికి పర్షియా సరికొత్త సూచనలు

ప్రధాని మొస్సాదిక్‌తో అమెరికా నూనె పారిశ్రామిక ప్రముఖుని చర్చలు

టెహ్రాన్, సెప్టెంబరు 4: పర్షియా నూనె పరిశ్రమను పరిశీలించి పోవడానికివచ్చిన అమెరికన్ పారిశ్రామికవేత్త విలియం జోన్స్ అబాదన్ ప్రాంతంలో తన పర్యటనానికాలనుగూర్చి ఒకరిపోర్టును తయారుచేసి డా॥ మొసాదిక్‌కు పంపగలరని తెలుస్తున్నది. నేను ఈయన ప్రధాని మొసాదిక్‌ను, అనంతరం అమెరికన్ రాయబారి ...

గూర్చి చర్చించడానికి పర్షియా పార్లమెంటు తాలూకు ఎగువసభ ఈనెల 18 తేదీనాడు సమావేశమౌతుంది. అయితే దిగువసభ 10వ తారీఖునాడే, ఈ చర్చను ప్రారంభించగలదని డా॥ మొసాదిక్ అంటున్నారు.

కార్మికులకూ పోలీసులకూ ఘర్షణ

కమ్యూనిస్టుపార్టీతో మద్రాసు ప్రజాపార్టీ పొత్తు

సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ వ్యాఖ్య

పూనా, సెప్టెంబరు 4: కె. ఎమ్. పీ. సోషలిస్టు పార్టీలు ఏకమైపోయినతర్వాతకూడా, మద్రాసులో ప్రజాపార్టీ సభ్యులు కమ్యూనిస్టులతో సహకరిస్తూ వుండేట్టయితే, యిక అంతకంటే హాస్యాస్పదమైన విషయం మరొకటి వుండబోదని సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఈవేళ ఇక్కడ అన్నారు.

తాత్కాలిక ప్రయోజనాపేక్షతో ఇట్టి ద్వంద్వ విధానాలను అవలంబించటంవల్ల మేలేమీ కలగకపోగా చివరికి హాని కలుగుతుంది. అసలు ఈ రెండు పార్టీలు ఏ ఆశయాలను సాధించటం కోసం అని ఏకం అవుతున్నాయో ఆ ఆశయాలకే దెబ్బతిని పోతాయి. బొంబాయిలో ఈనెల 26వ తేదీన సోషలిస్టు కె. ఎమ్. పి. పార్టీల సంయుక్త సమావేశం ఎలాగూ జరుగుతుంది గదా అప్పటివరకు వివాదాస్పదమైన ఈ విషయాన్ని గురించి మాట్లాడకుండా వూరుకోవడమే మంచిదన్న ఉద్దేశ్యంతో నేనీ ప్రస్తావన ఇంతవరకు ఎక్కడ తేలేదు. ...

(2-వ పేజీ చూడుడు)

రాయలసీమ విశ్వవిద్యాలయం

త్వరగా యేర్పరచాలని మంత్రిగారి సలహా

... విశ్వవిద్యాలయం త్వరగా యేర్పడేట్లు చేయాలని సలహా యిచ్చారు.

ఉపాధ్యాయ శిక్షణ పాఠశాల

ఈ పట్టణంలో ఉపాధ్యాయ శిక్షణ పాఠశాలను నెలకొల్పటకు, అధికారుల ... అన్వేషిస్తున్నారు.

(స్వ. వి.)

"చైనా ఆధిపత్యానికి స్వస్తిచెప్పి సమాధానానికి రండి"

కొరియా కమ్యూనిస్టులకు సమితి ప్రతినిధి మేజర్ జనరల్ కొలిసన్ హితవు

పాన్‌ముంజాన్, సెప్టెం 4: నేడు పాన్‌ముంజాన్‌లో జరిగిన యుద్ధ విరమణ సమాలోచనల సందర్భంలోసమితి ప్రతినిధి మేజర్ జనరల్ హారిసన్ ఉత్తర కొరియా కమ్యూనిస్టులను,చైనావారి ఆధిపత్యాన్ని పరిత్యజించవలసిందిగా కోరారు.

ఉత్తర కొరియాలో ఒకవైపు ప్రజలు నానా అవస్థలూ పడుతూవుంటే, ఈ కమ్యూనిస్టు పాలకులు ఏ విధంగా చైనా కమ్యూనిస్టుల కోరికలకు, వాంఛలకు లిల ఒగ్గమున్నారో అర్థం కావటం ...

ప్రజల అభిమతాన్ని క్షేమాన్ని ఎన్నడూ అనాదరించవు. మీరుచేసే ప్రచారం మాస్తే, ప్రజలకు ఏవో మహా సౌభాగ్యాన్ని చేకూర్చడం కోసం ప్రయత్నిస్తున్నట్లు ప్రోగిపోతూవుంటుంది. ...

(2-వ పేజీ చూడుడు)

విజయవాడ మున్సిపల్ ఎన్నికలపై ఇంజక్షన్ అర్జీ

నామినేషన్లు స్వీకరించరాదని జిల్లా మున్సబ్ ఉత్తర్వు తిరిగి ఉపసంహరణ

విజయవాడ, సెప్టెంబరు 5: ఓటర్ల జాబితాలు, కొత్తగా విభజింపబడిన వార్డుల ప్రకారం సరిగాలేవని, యీ జాబితాలు సరిగా ఉన్నట్లయితే ఎన్నికల్లో పాల్గొనదలచామని, కనుక ఎన్నికలను ఆపు చేయించవలసిందని కొందరు ఓటర్లు దాఖలుచేసిన పిటిషన్లను పురస్కరించుకొని విజయవాడ అడిషనల్ జిల్లా మున్సబు సి. హెచ్. ఎస్. రామారావుగారు, పురపాలకసంఘపు ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించరాదని ఎన్నికలాఫీసరు(మున్సిపల్ కమీషనరు) కు ఉత్తర్వుచేస్తూ, తాత్కాలిక ఇంజంక్షన్ జారీచేశారు.

పార్వతీపురం ఉపఎన్నిక

19 న నామినేషన్

మదరాసు, సెప్టెంబరు 5: శ్రీకాకుళము జిల్లా పార్వతీపురం నియోజకవర్గమునుండి మదరాసు లెజిస్లేటివు అసెంబ్లీ సభ్యత్వ ఉపఎన్నికకు ఎన్నికకమిషన్ ఈ దిగువ కార్యక్రమం నిర్ణయించింది.

సెప్టెంబరు 19: నామినేషనులు దాఖలు చేయుటకు ఆఖరుతేదీ.

సెప్టెంబరు 22: నామినేషనుల పరిశీలన.

సెప్టెంబరు 25: నామినేషనులఉపసంహరణకు కడపటితేదీ.

అక్టోబరు 26: అవసరమైనచో పోలింగ్ జరుగుతేదీ.

కురుపాంరాజా శ్రీ వి. దుర్గాప్రసాద్ వీరభద్రదేవుగారి అకాల మరణం వల్ల ఈ ఉప ఎన్నిక జరుగవలసి వచ్చింది.

ఆంధ్రకాంగ్రెసు కార్యవర్గం

పార్వతీపురం నియోజకవర్గ నామినేషన్లు 19వ తేదీనే ఆఖరు గనుక కాంగ్రెసు అభ్యర్థిని నిర్ణయించడానికి ఆంధ్రకాంగ్రెసు కార్యవర్గం శ్రీకాకుళంలో 18వ తేదీ ఉదయం జరుగుతుందని ఆం. ప్ర. కాం. అధ్యక్షులు సంజీవరెడ్డిగారు తెలియచేస్తున్నారు.

కమ్యూనిస్టు నాయకులకు గాయాలు

మిరియాలగూడెం ఎన్నికల సభలో అల్లరి

విజయవాడ, సెప్టెంబరు 5: ...

అక్టోబరు 2న కమ్యూనిటీ ప్రాజెక్టులపని ప్రారంభం

"స్వయం సహాయం ఉత్తమ సహాయం"

—(o)—

ఢిల్లీ ప్రజల ఆదర్శ కృషి


ఆసియా సమస్యల పరిశీలనకు న్యూయార్క్‌లో అంతర్జాతీయ సభ

న్యూయార్క్, సెప్టెంబరు 4: ఆసియా సమస్యలను గురించి చర్చించడానికి సెప్టెంబరు 24న తేదీన న్యూయార్కులో అంతర్జాతీయ సమావేశం ఒకటి ఏర్పాటుచేయబడుతుంది. ఈ సమావేశం 4 రోజులపాటు జరుగుతుంది.

గంటల పంచాంగం

నందనసంవత్సర భాద్రపద బహుళ తృతీయ
1952 సం॥ సెప్టెంబరు 6 శనివారం
తృతీయ రా 11-28 ఉ భా ఉ 6-31
శవ తె 4-43 వర్జ్యం సా 6-36 ల 7-మ.

బ ఛవితి సెప్టెంబరు 7 ఆదివారం
చవితి రా 9-22 అశ్వి రా 8-33
వర్జ్యం రా 11-44 ల 1-15 వ.



ఆంధ్రపత్రిక

ఒంటరిగా యొనరించిన పరిపరి యుద్ధము తన సమయమున తగు వారలు సహాయపడినవారలు యను పరమధర్మపథమును తెల్పెన్ - (మహాభారతము)

నందన సం॥ భాద్రపద బహుళ తృతీయ
శనివారం

ప్రపంచ ఆర్థిక సమస్యలు

"ప్రజలు తమ అవసరాలను పరిమితం చేసుకోవాలి. ఆదాయంలో కొంత మొత్తం నిలవ చేయడం అలవరచుకోవాలి. ఈ మొత్తాన్ని ప్రభుత్వం ప్రారంభించే అభివృద్ధి ప్రాజెక్టుల నిర్వహణకు ఋణంగా ఇవ్వాలి. ఈ విధంగా జరిగితేనే ప్రపంచ రాజ్యాలను ఎదుర్కొంటున్న ద్రవ్యోల్బణ సమస్య పరిష్కారమవుతుంది." ...

'హామ్యూ' ఉద్యమం ప్రజాసామాన్యంలో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తున్నది.

ప్రపంచ ద్రవ్యనిధి పాలకవర్గం సూచించినట్లు ఈ సమస్యా పరిష్కారం అమెరికా ఆర్థిక విధానంపై హెచ్చుగా ఆధారపడివుంది. పశ్చిమ రాజ్యాల ఆయుధ ఉత్పత్తి కార్యక్రమంవల్ల ఆర్థికస్తోమతు లేని దేశాల ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా తారుమారైపోతున్నదీ బ్రిటన్ గత రెండు సంవత్సరాల అనుభవాన్ని పరిశీలించితే స్పష్టమవుతుంది. పశ్చిమ రాజ్యాల ఆయుధోత్పత్తి కార్యక్రమంవల్ల పశ్చిమ రాజ్యాల ప్రజలేగాక ప్రపంచ దేశాల ప్రజలందరూ ద్రవ్యోల్బణ ఫలితాలను అనుభవించవలసివస్తుంది.

ద్రవ్యోల్బణం కేవలం ఆర్థిక సమస్యేఅయినా, మరొక ప్రపంచయుద్ధం ప్రారంభం కాగల అవకాశాలు లేవని నిర్ధారణ అయ్యేవరకూ, ఆ సమస్య పరిష్కారం కాదు. ...

వర్తక వ్యాపారాలవల్ల ఏర్పడిన ద్రవ్య చెల్లింపు సమస్య

లోటు దేశాలు ముందు ద్రవ్యోల్బణాన్ని అరికట్టుకోవాలని ప్రపంచ డైరెక్టరు సలహా

మెక్సికోసిటీ, సెప్టెంబర్ 5: వర్తక వాణిజ్యాల ఫలితంగా ఒక దేశం ఇంకో దేశానికి ఇవ్వవలసివున్న మొత్తాలను చెల్లించడం విషయమైన సమస్యాన్వయంగా పరిష్కారం కావాలంటే, యిట్టి చెల్లింపుల విషయంలో లోటును ...

జ్ఞాన సముపార్జనకు కృషి చేయాలి

విద్యార్థులకు ముఖ్యమంత్రి ఉద్బోధ

విద్యార్థుల ఆందోళన విరమణ

[1 వ పేజీ తరువాయి]

...చెప్పారు.

ఇంతేకాక ఇలాంటి దుష్టశక్తుల వ్యవస్థ సంస్థానంలో ప్రచ్ఛన్నంగా ఒకటి వ్యవహరిస్తున్నట్లు కూడ తేలిందని, గూఢ చిహ్నాలు పాకిస్తాను చేరవేస్తూ వచ్చిన కొన్ని ... అప్పుడు 30 మందికి పైగా అరెస్టు అయినారు కూడాను. ...

కల్లోలమంతా సద్దుమణిగింది

'ప్రతిఫలం'

విద్యార్థులకు యూనియన్ విజ్ఞప్తి

'శతవృద్ధు' మరణం

ఐసెన్‌హోవర్ దౌత్య యాత్ర ప్రణాళిక

(1 వ పేజీ తరువాయి)

కల్లోలాలు జరిగిన ప్రాంతాల్లో మంత్రుల పర్యటన

హైదరాబాదు, సెప్టెంబరు 4: హైదరాబాదు మంత్రివర్గంవారు ఇవాళ సాయంత్రం సమావేశంలో అత్యవసర సమావేశం జరిపి, నిన్న నేటి అల్లర్ల తర్వాతి స్థితిగతులను, శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. ...

ఈ సమావేశానంతరం ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు ...

గురువారం కాల్పుల్లో ముగ్గురి మరణం

వరంగల్లులో దుకాణాలు హోటళ్లు బంద్

ఖమ్మం, వరంగల్లు విద్యార్థులు పాఠశాలలకు పోలేదు

హనుమకొండ సంఘటన

ప్రభుత్వానికి, ప్రజలకు పుర పెద్దల విజ్ఞప్తి

ముఖ్యమంత్రి వద్దకు విద్యార్థుల రాయబారం

దక్షిణ ఆఫ్రికాలో సత్యాగ్రహోద్యమం

ఈజిప్టు మంత్రివర్గం పునర్నిర్మాణం

రీజెన్సీ కౌన్సిల్ ముఖ్యమంత్రి చర్చలు

విదేశాలతో సంబంధాలు

కైరోలో పకడ్బందీ కాపలా

ఎన్నికల ఆనర్హత తొలగింపు

వేలంపాట ద్వారా మునిసిపల్ ఎన్నికలు:

విరుదునగర్‌లో సరికొత్త పద్ధతి

విరుదునగర్, సెప్టెంబరు 4: స్థానిక మునిసిపల్ ఎన్నికల సందర్భమున యిక్కడ మూడు స్థానాలకు కొంతమంది స్వతంత్రులు నామినేషను కాగితాలు దాఖలు చేశారు. వీరికి రాజీ కుదర్చాలనే ప్రయత్నమున విరుదునగర్ ట్యూటికోరిన్ ప్రముఖులు ఒక సూచన చేశారు. ... ఎవరు ఎక్కువ పాట పాడితే వారు ఎన్నికలలో పోటీ చేయ అర్హులౌతారని, తక్కిన రెండు స్థానాలు తమ నామినేషన్లు ఉపసంహరించుకోవాలని ఈ ప్రముఖులు సూచించారు. ఇరువురు అభ్యర్థులు ఈ సూచనను అంగీకరించారు. నిన్న వేలంపాట జరిగింది. శ్రీ అయ్యగి నాడార్ పాడినారు అందరి కంటె ఎక్కువ పాట. అనగా 20,000 రూపాయలు పాడారు. నామినేషన్లు ఉపసంహరించని వేరే దాటిపోయినప్పటికీ తక్కిన రెండు స్థానాల నిలువ బడిన సభ్యులు రేపు తమ నామినేషన్లు ఉపసంహరించుకోవాలని ఆశించబడినారు. ఈ వేలంపాటవల్ల అయ్యగి నాడార్, పడిపాడు మున్సిపల్ సంఘంలో యెక్కువ స్థానాలు పొందడానికిన్ని, అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులను ఆక్రమించడానికిన్ని అవకాశం యేర్పడుతున్నది. తవరికి ముఖ్యఅవసరాలు తీరుతవి.

వరిదన్నపేటలో పోలింగు

ప్రశాంతంగా పరిసమాప్తి

భువనగిరి విజయం: స్వామీజీ హర్షం

హైదరాబాదు ప్రభుత్వంపై ఆరోపణలు

నిరాధారమైనవని అధికార ప్రకటన

హోస్పేట ఆయుధ సామగ్రి వర్తకుని లైసెన్సు రద్దు

సమితి ప్రతినిధి సలహా

(1 వ పేజీ తరువాయి)

కొరియా సమస్యపై సమితి సర్వప్రతినిధి సమావేశం చర్చ

కావలెను

కారాగ్రహాల పరిశీలన నిర్మూలన

స్వామీజీ నిరసన

భీమవరం, సెప్టెంబరు 4: స్వామి [illegible] ఉదయం ప్రార్థన [illegible] ప్రసంగిస్తూ, మద్రాసు [illegible] కారాగృహాల కోసం [illegible] ప్రభుత్వం [illegible] కారాగృహాలను [illegible]. "ప్రభుత్వం చేసిన [illegible]" అన్నారు. కేంద్ర ప్రభుత్వం [illegible] కల్పించుకోవాలని [illegible].

మద్రాసు హోటల్సు అసోసియేషను

[illegible]

మద్రాసు కార్పొరేషన్ టెండరు నోటీసు

[illegible] 1952 [illegible] రూ. 1,50,000/-లు [illegible]

నరసింహం, [illegible] 31-8-1952 కమీషనరు.

నోటీసు

[illegible] A.S. 8/52. [illegible] 1952 [illegible]

ప్రకటన

[illegible]

ఓన్. శ్రీహరినారాయణులు.

[illegible]

మద్రాసు తమిళులదని రాజాజీ ప్రకటన

అనుచితమని భీమవరం తాలూకా కాంగ్రెసు తీర్మానం

భీమవరం, సెప్టెంబరు 2: మద్రాసు నగరం తమిళులదే [illegible] మద్రాసు ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారు, [illegible] చేసిన ప్రకటన చాలా అనుచితంగా ఉన్నదని, భీమవరం తాలూకా కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీవారు, [illegible] తీర్మానం చేశారు. "ఇటు ఆంధ్రులకు, అటు తమిళులకు [illegible] మద్రాసు ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారు, మద్రాసునగర భవిష్యత్తును గురించి [illegible] మద్రాసు తమిళులదని [illegible] ఆంధ్రులది కాదని, [illegible] కాంగ్రెసు కమిటీలు కూడా యిలాంటి అభిప్రాయాలను ప్రకటించవలసిందిగా, యీ కమిటీ వారు కోరుతున్నారు." అని తీర్మానంలో పేర్కొన్నారు.

"ఆంధ్రరాష్ట్రం విషయమై నిర్ణీతమైన, నిశ్చితమైన విధానమును కాంగ్రెసుపార్టీ నిర్దేశించవలసిన అవసరం [illegible]

[illegible]

భీమవరంలో పత్తా (?) [illegible]

[illegible] (స్వ. వి.)

ఏలూరులో బియ్యం ధర పెరుగుదల

ఏలూరు, సెప్టెంబరు 3: [illegible] 52 మానికల బియ్యం బస్తా 71/- నుంచి [illegible]

కరువుకాలంలో ఉపయోగానికి ప్రపంచ ఆహార నిల్వలు

ఐయిదు రాజ్యాల సూచనలు

[illegible], సెప్టెంబరు 3: ప్రపంచంలో యొక్క [illegible] ఉపయోగించడానికి, ఆహారాన్ని నిలువచేసి వుంచడానికి 5 దేశాలు, ఇంగ్లండు, ఫ్రాన్సు, అమెరికా, ఆస్ట్రేలియా, ఇండియా సంకల్పిస్తున్నవి. [illegible] 1900 కాలరీలు [illegible] 700 కాలరీలు [illegible] వారితో కూడిన సంఘం తెలుపుతున్నది.

కర్నూలు జిల్లాలో క్షామపరిస్థితులు

ప్రభుత్వ ఉదాసీన వైఖరిపై శ్రీ నాగిరెడ్డి విమర్శ

కర్నూలు, సెప్టెంబరు 4: మద్రాసు శాసనసభ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు తరిమెల నాగిరెడ్డిగారు కర్నూలు జిల్లాలో పర్యటన ముగించుకొని నిన్న ఉదయం యిక్కడికి వచ్చారు. [illegible] పట్టణ న్యాయవాదయం. మల్లయ్య గారి అధ్యక్షతన జరిగిన పెద్దబహిరంగ సభలో నాగిరెడ్డిగారు ఉపన్యసిస్తూ రాయలసీమ జిల్లాలో క్షామ పరిస్థితులను గురించి, ముఖ్యమంత్రి రాజగోపాలాచారి గారికి వచ్చి చెప్పడం సాధ్యం కాదని అన్నారు.

అనంతపురం జిల్లా కదిరి తాలూకాలో 32 మంది చిత్తూరు జిల్లాలో [illegible] చనిపోయారని చెప్పారు. మంత్రి వర్గంలో రాయలసీమవారు నల్గురున్నారని, రాజాజీ గొప్పగా చెప్పుకుంటారు. కాని, వారు రాజాజీ కీలుబొమ్మలేనని రాయలసీమ [illegible] "చేయడంలేదు" అని నాగిరెడ్డిగారన్నారు.

కర్నూలు జిల్లా ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు సి. పుల్లారెడ్డిగారు మాట్లాడుతూ, కోయిలకుంట్ల, సిరివెళ్ల, కంభం మార్కాపురం తాలూకాలలో [illegible]

[illegible] (స్వ. వి.)

మంగళగిరికి మంచి నీటి సప్లయి

దేవాలయ కోనేటినుంచి చేయడానికి కృషి

మంగళగిరి, సెప్టెంబరు 1: [illegible] కొంత తీరగలదని భావిస్తున్నారు. (స్వ. వి.)

"యుద్ధం దగ్గర్లోవుంది"

కాంతి మహాసభలో డాక్టర్ జైసూర్య ప్రసంగం

ఏలూరు, సెప్టెంబరు 1: యుద్ధం మనం అనుకొనేదానికంటే దగ్గర్లో వున్నదనీ, అసలు ఇదివరకే ప్రారంభం కావలసినదనీ, కాలేదంటే యుద్ధం చేసేవారి స్వబుద్ధివల్ల కాక, ప్రజా వాణి వ్యతిరేకంగా వున్నందువల్ల నే [illegible] పార్లమెంటు సభ్యుడు డాక్టర్ జైసూర్య [illegible] కాంతి మహాసభలో ప్రసంగిస్తూ అన్నారు. ప్రపంచం అంతా ఈనాడు రెండు కూటములుగా వుంది. రెండూ యుద్ధానికి సిద్ధంగా నే వున్నాయి. [illegible] భారత దేశాన్ని రంగంగా ఏర్పరుచుకొందామను నే, మన దేశాన్ని తన యుద్ధ యంత్రంలో భాగంగా ఉపయోగించుకో నీయమని మనం ఖండితంగా తెలపాలి. అని జైసూర్య ప్రసంగించారు. తర్వాత రేణూ చక్రవర్తి (ఎం.పి.) ప్రసంగించారు. రాత్రి సాంస్కృతిక ప్రదర్శనాలు జరిగాయి. జైసూర్య ప్రసంగానికిముందు రాళ్లభండి [illegible] నరసింహా రెడ్డిగారు వివిధ ఉపసంఘాల నివేదికలు చదివారు. (స్వ. వి.)

గంజాం జిల్లాలో వర్షాభావం

ఎక్కడా ఊడ్పులే కాలేదట

కటకం, సెప్టెంబరు 3: గంజాంజిల్లాలో వర్షాభావంవల్ల పరిస్థితులు చాలా ఆందోళనకరంగా వున్నవని తెలియవచ్చింది. ఆజిల్లాలోని తాలూకాలోనూ ఊడ్పులే ఇంకా పూర్తి కాలేదట. ఒక వారం రోజుల్లో వర్షం వస్తే సరే, లేకపోతే ప్రజలు చాలా ఇబ్బంది పడవలసి వస్తుందంటున్నారు. స్వ. వి.

తాడేపల్లిగూడెం తాలూకా కాంగ్రెసు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 2: ఈ తాలూకా కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ కార్యవర్గంవారు, యిటీవల [illegible] సత్యనారాయణగారి అధ్యక్షతన సమావేశమై, తాలూకాలో అన్ని గ్రామాలలో, [illegible] 12 [illegible] ఏర్పాటు చేస్తూ [illegible] ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. [illegible] గవర్నరుగా డా॥ పట్టాభిగారిని, [illegible] సభ్యురాలుగా దుర్గాబాయిగారిని, [illegible] పంచవర్ష ప్రణాళిక అమలు జరుపుటకు ఒక మండలానికి సలహాదారుగా కొంత రామమూర్తిగారిని నియమించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానించారు.

[illegible] గ్రామాలకు జిల్లాబోర్డువారు, ప్రభుత్వము తగు సహాయం చేయాలని కోరుతూ తీర్మానం చేశారు.

ప. గోదావరిజిల్లా క్షయ ఆస్పత్రికి నిడదవోలు పౌరుల విరాళం

నిడదవోలు, సెప్టెంబరు 2: పశ్చిమ గోదావరిజిల్లాలోనిర్మింపబోయే క్షయ ఆస్పత్రికి విరాళాలు సేకరించే నిమిత్తం, [illegible] (స్వ. వి.)

చేనేత పరిశ్రమ: భారత పరిశ్రమలమంత్రి వైఖరి

గుంటూరుజిల్లా చేనేత కాంగ్రెస్ పెద్దల విమర్శ

చీరాల, సెప్టెంబరు 3: చేనేత పరిశ్రమను గురించి భారతపరిశ్రమలమంత్రి టి. టి. కృష్ణమాచారిగారు ఇటీవల మద్రాసు వాణిజ్యమండలి [illegible] చేనేతవారి ఆశాలపై నీళ్ళు చల్లేటట్లుగా వున్నవని గుంటూరుజిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు [illegible] అసలు చేనేతపరిశ్రమ వుండే పనిలేదన్నట్లుగా మాట్లాడడం [illegible] భారతప్రభుత్వఅభిప్రాయమా స్పష్టపడవలసి వుంది. అని వారు ఆ ప్రకటనలో అన్నారు. [illegible] జీవనం కల్పించగలిగింది చేనేత పరిశ్రమను గురించి, 40[illegible] నుండి 50[illegible] వరకూ [illegible] వస్త్రాలన్నీ చేనేతకు ప్రత్యేకించాలని వారా ప్రకటనలో కోరారు.

కృష్ణాజల వినియోగం ఆంధ్రులప్రమత్తులై వుండాలని రైతు సంఘ పెద్దల ప్రకటన

విజయవాడ సెప్టెంబరు 1: "కృష్ణా జలాలవినియోగం నందికొండ ప్రాజెక్టు గురించి ఖోస్లా కమిటీ స్థానింపు కమిషను చేసిన [illegible] ఆంధ్ర ప్రజల అభీష్టానికి అనుకూలంగానే వున్నాయి. అయితే, నందికొండ ప్రాజెక్టు నిర్మాణం కాకుండా చేయడానికి కొన్ని దుష్టశక్తులు మద్రాసులోనూ, ఢిల్లీలోను తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ ప్రయత్నాలు ఫలించకుండా, ఆంధ్ర ప్రజ అప్రమత్తులై వుండాలి. ఖోస్లా కమిటీ సూచించిన పథకం పంచవర్ష ప్రణాళికలో చేర్చే వరకూ ఆందోళన సాగించాలి. అని ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు [illegible] గోపాలరావు, వై. వి. కృష్ణారావు గార్లు ఒక ప్రకటన చేశారు.

నిడదవోలు తాలూకాలో రైతులకు ఎరువుల అప్పులు

నిడదవోలు, సెప్టెంబరు 3: "అధిక ఆహారోత్పత్తి" స్కీము ననుసరించి రైతులకు రసాయనిక ఎరువులు కొనే నిమిత్తం, యీ తాలూకాలో నేటి వరకు 55000/-లు ప్రభుత్వము చే రుణము మంజూరు చేయబడెను. అందు చేటివరకు రైతులకు, కో ఆపరేటివ్ డిమాన్‌స్ట్రేటరు గారు రు. 33000/-లు వరకు పంచిపెట్టారు. రైతులు 300 టన్నుల రసాయనిక యెరువులు కొని పంటభూములలో వేసినట్లు అంచనా తేలినది.

విద్యావిధానం మార్చాలి ఆర్థిక మంత్రి సూచన

మద్రాసు, సెప్టెంబరు 5: "ప్రస్తుత విద్యావిధానం నిరర్థకంగా ఉంది. విద్యార్థుల పరిపూర్ణ బుద్ధి వికాసానికి తోడ్పడేటట్లుగా విద్యా విధానాన్ని మార్చాలి" అని మద్రాసు ప్రభుత్వ ఆర్థిక శాఖా మాత్యులు సి. సుబ్రహ్మణ్యంగారు నిన్న సాయంత్రం [illegible] కళాశాల గణిత శాస్త్ర విజ్ఞానశాస్త్ర సంఘ ప్రారంభోపన్యాసం చేస్తూ చెప్పారు. ప్రిన్సిపాల్ ఎం. కె. [illegible] గారు అధ్యక్షత వహించారు. గణితశాస్త్ర అధ్యాపకులు కె. రాజగోపాల [illegible] గారు స్వాగతమిచ్చారు. అధ్యక్షులు ఈ కళాశాలను ఫస్టుగ్రేడ్ కాలేజిగా మార్చడానికి ప్రభుత్వం తోడ్పడాలన్నారు. విద్యార్థి సంఘ అధ్యక్షులు ఎ. చంద్రశేఖర్ గారు సంఘకార్యకలాపాలను వివరించారు.

ఆర్థిక మంత్రి సి. సుబ్రహ్మణ్యంగారు విద్యయొక్క పరమార్థం [illegible] ప్రస్తుత విద్యావిధానం ఎందుకూ పొందకుండా నిరర్థకంగా ఉన్నదన్నారు. [illegible]

[illegible] (స్వ.వి)

ఏరాలలో వర్షం

[illegible] (పి. టి. ఐ.)

వెనుకబడిన జాతుల అభివృద్ధి సమస్య

ప్రభుత్వానికి కృష్ణాజిల్లా సంఘ కార్యకర్తల సూచనలు

విజయవాడ, సెప్టెంబర్ 3: కృష్ణాజిల్లా వెనుకబడినజాతుల సంఘ కార్యకర్తలు, మొన్న 30 న జరిగిన సమావేశంలో [illegible] అధ్యక్షత [illegible] భవనంలో సమావేశమై, [illegible] తీర్మానించారు.

పంచవర్ష ప్రణాళికలో చేతివృత్తులకు అవకాశాలు కల్పించినందుకు హర్షం [illegible] వర్గాల చేతివృత్తులకు కూడా చేనేత [illegible] తీర్మానించారు.

హరిజనులకు, హరిజన క్రైస్తవులకు యిస్తున్నట్లు, ఇస్తున్నట్లే వెనుకబడిన జాతులవారికి కూడా ఇళ్ళస్థలాలివ్వాలని, [illegible] తీర్మానాలు చేశారు.

ఈ సమావేశానికి 400 మంది ప్రతినిధులు వచ్చారు. ప్రత్యేకాహ్వానంపై మల్లెల కోదండరామ చక్రవర్తి, ఎం. కృష్ణారావు, టి. ఎస్. ప్రకాశరావు, నాగభూషణము, కోడె అప్పారావు, కొంత వెంకటరత్నం గారలు ప్రత్యేకాహ్వానంపై హాజరైనారు. రాష్ట్ర సంఘాధ్యక్షులు [illegible] రాష్ట్ర సంఘాన్ని పటిష్టం చేయుటకు కావలసిన మార్గాలను తెలియజేశారు.

కౌన్సిల్ ఆఫ్ స్టేట్సుకు నీలంసంజీవ రెడ్డిగారు పోటీలేకుండా ఎన్నికైనందుకు సభవారు అభినందిస్తూ తీర్మానం చేశారు.

కృష్ణాజిల్లా అడ్‌హాక్ కమిటీ

కృష్ణాజిల్లా వెనుకబడిన జాతుల సంఘ అడ్‌హాక్ కమిటీ సభ్యులుగా యీ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు:

శ్రీయుతులు పెదసింగు నాగేశ్వరరావు (అధ్యక్షుడు) డా॥ మల్లెల కోదండరామ చక్రవర్తి (విజయవాడ) దాలిపర్తి పిచ్చహరి (బందరు), బి. వెంకటస్వామి (బుట్టయ్యపేట), గడ్డెల క్రిష్టయ్య (ఇంగిలిపాక), [illegible] (గుడివాడ), యర్ర చినకోటయ్య (కొత్తిఊరు), పల్లిగాని గోపాలస్వామి (నూజివీడు), దోనెపల్లి లక్ష్మీపతి (జగ్గయ్యపేట), కె. వెంకటస్వామి (లింగాల), చిట్టూరి భద్రాచలం (కంకిపాడు), నక్కా వెంకటరావు (కోలవెన్ను), కటారి సత్యనారాయణ (గుడివాడ), కె. [illegible] (లింగాల), భట్టు కుమారస్వామి (పెదన), పిల్ల మాణిక్యం (వుయ్యూరు) గారలు అవసరమైనచో ఇంకా కొంత మందిని కో-ఆప్టు చేసుకోవటానికి ఈ కమిటీకి అధికారమిచ్చారు.

విజయవాడ అడ్‌హాక్ కమిటీ

విజయవాడసంఘ అడ్‌హాక్ కమిటీ సభ్యులుగా ఈ క్రింది వారిని ఏకగ్రీవముగా ఎన్నుకోవడమైనది.

శ్రీయుతులు [illegible] (అధ్యక్షులు) సర్వసిద్ధి సూర్యనారాయణ, మల్లెల కోదండరామ చక్రవర్తి, కొంత వెంకటరత్నం, లక్ష్మీపురపు వెంకటేశ్వర్లు, [illegible] సీతారామస్వామి, [illegible] నాగభూషణం, [illegible] వెంకట రామానుజ మూర్తి, రాంపల్లి [illegible] అప్పలస్వామి, కోడె అప్పారావు, దాసరి అప్పలస్వామి, [illegible] హనుమంతరావు, [illegible] చార్యులు, [illegible] సుబ్బారావు గారలు. అవసరమైనచో ఇంకా కో ఆప్టు చేసుకోవటానికి ఈ కమిటీకి అధికారమివ్వడమైనది.

బాలిక ఒంటిపై నగల అపహరణ

ధర్మవరం, సెప్టెంబరు 2: [illegible] శనివారం అక్కలక్ష్మమ్మ అను నొక బాలిక, ఉదయం 10 గం॥ లప్రాంతంలో [illegible] బాలికలతో కలిసి యింటికి వస్తుండగా, [illegible] పండ్లు కొనియిస్తానని ఆశ చెప్పి, ఆ బాలికను ఊరిబైటకు తీసుకొనిపోయి, [illegible] 600/- ల విలువగల [illegible] తీసుకొని [illegible] బాలికను వెదికి తీసుకొని వచ్చారు. నగలు అపహరించిన వ్యక్తి ఆచూకీ యింతవరకూ తెలియలేదు. (స్వ. వి.)

పత్తికొండ తాలూకాలో భూమి పంపిణీ (?)

అదవాని, సెప్టెంబరు 1: మద్రాసు ప్రభుత్వ సహకార శాఖామంత్రి [illegible]

కాంగ్రెస్ కార్యకర్తల బాధ్యత

ఉపాధ్యక్షుని ఉద్బోధ

[illegible], సెప్టెంబరు 4: కష్టపడి, ఉత్సాహంతో పనిచేసి సకాలంలో లభించిన భారత స్వాతంత్ర్య సమరం దానిని [illegible] చేయవలసిన బాధ్యత కాంగ్రెసువాదులందరిమీదా వున్నదని డా॥ రాధాకృష్ణ నేడిక్కడ కాంగ్రెసు కార్యకర్తల సభలో మాట్లాడుతూ అన్నారు.

దేశంలో ముఖ్యంగా ఆర్థిక, సాంఘిక విప్లవాన్ని మనం తీసుకురావలసి [illegible] కాంగ్రెసువాదులు రక్షించాలి అని ఆయన వారిని ఉద్బోధించారు.

కాంగ్రెసు వాదులేమి, ఇంకా ఇతరులేమి, స్వంత లాభాన్ని ఎంచక, ప్రజాసేవ చేయడమే ధ్యేయంగా పనిచేయవలసి వున్నదని, ఈ విషయంలో కాంగ్రెసువాదులు ముందంజ వేయాలని డా॥ రాధాకృష్ణన్ కోరారు.

కాంగ్రెస్ దేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాయించి ఇచ్చింది. అయితే ఈ రాజకీయ స్వాతంత్ర్యం సంపూర్ణ స్వాతంత్ర్యంలో ఒక్క భాగంమాత్రం. మనం సంపూర్ణంగా స్వతంత్రులం కావాలంటే, ఆర్థిక, సామాజిక స్వాతంత్ర్యాలను కూడా పొందవలసి వుంటుంది. ఇప్పుడు ఈ విషయంలో పని మందగొడిగా సాగుతున్నది. కాలం మనల్ని సవాలు చేస్తున్నది. ఆ సవాలును గ్రహించి, పని చేయగల్గితే, విజయం మనదేనని వేరుగా చెప్పనక్కరలేదు.

ఆర్థిక సామాజిక రంగాల్లో మనం త్వరితగతిని పనిచేయని కారణం చేత, ప్రజలలో కాంగ్రెస్‌పట్ల వున్న తాత్పర్యం పూర్వంకన్నా కొంత సన్నగిల్లిపోయింది. దేశంలో ఇందువల్ల అసంతృప్తి లబపిపోయింది. అందువల్ల ఇట్టివిషయాలలో ప్రమత్తులమై వుండటం తగదు. వుంటే విపరీతాలు తప్పవు. మనచుట్టూవున్న దేశాలను చూస్తే తెలుస్తుంది. ఈప్రపంచంలో మనం కాలుచూసుకోని నిలబడగల్గాలంటే ప్రతిపక్షాలవారు చేస్తామంటున్న కార్యాలనన్నింటిని మనం చేసి చూపాలి. ఈదేశంలో అరాచకం ఏర్పడితే, అందుకు బాధ్యత మన నెత్తిమీదపడకతీరదు.

అందువల్లనే కాంగ్రెసువాదులు అధికారంమీద వ్యామోహాన్ని, పదవులమీద అపేక్షను వదలుకొని పాటుపడాలి. ఇట్టివాంఛలను మనం వదుల్చుకోగలిగిననాడు దేశాన్ని ముందుకు తీసుకుపోగలగ్గామన్నమాటే.

పరిశ్రమలజాతీయకరణ

బ్రిటిష్ కార్మిక సంఘాల తీర్మానం

మార్గేట్, సెప్టెంబరు 3: లోగడ జాతీయం చేయబడిన పరిశ్రమలకు తోడు అదనంగా మరికొన్ని పరిశ్రమలను ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలని కోరుతూ, వామపక్షీయులు తెచ్చిన ఒక తీర్మానాన్ని అధిష్ఠానవర్గం వద్దంటున్న వినకుండా బ్రిటిష్ ట్రేడ్స్ యూనియన్ కాంగ్రెసు ఈ వేళ అత్యధిక సంఖ్యాబలంతో ఆమోదించింది. తీర్మానానికి అనుకూలంగా 4,542,500 ఓట్లు వ్యతిరేకంగా 3,210,000 వోట్లు వచ్చాయి.


ఉపాధ్యాయుల జీతభత్యాలకు బీహారు ప్రభుత్వ గ్రాంటు


పాట్నా, సెప్టెంబరు 3: స్థానిక స్వపరిపాలనా సంస్థలు, జిల్లావిద్యా సంఘాలు తిరు ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలోపాధ్యాయులకు అలవెన్సులు చెల్లించడానికన్న ఈ పెంచబడిన ప్రాథమిక పాఠశాలలోపాధ్యాయుల జీతాలు చెల్లించడానికన్నీ వీలు కలిగించేటందుకు బీహారు ప్రభుత్వం మొత్తం 1 కోటి 12 లక్షల రూపాయలు గ్రాంటు మంజూరు చేసింది.

ఉత్కళపత్రికపై హరికృష్ణ మెహతాబ్ మానవష్టం దావా


కటక్, సెప్టెంబరు 3: ఉత్కళదైనిక పత్రిక 'మాతృభూమి', పైనను మాతృభూమి వారపత్రిక పైనను కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ హరికృష్ణ మెహతాబ్ గారు ఒక లక్ష రూపాయలకు మానవష్టం దావా దాఖలు చేశారు. ఒరిస్సాలోను, పలు సలను ప్రచారంకల ఈ పత్రిక తనకు మానవష్టం కలిగించిందని మాజీ కేంద్ర మంత్రి అయిన ఈయన వాదించారు. ఉభయ పత్రికల సంపాదకులైన శ్రీ బాలకృష్ణ కార్ పైనను, ముద్రాపకుడయిన రామచంద్రకార్ పైనను పేరు [illegible]

[illegible] ఆగస్టు 28 తేదీన [illegible] సందర్భంలో, [illegible] పత్తికొండ తాలూకాలో కోఆపరేటివ్ భూమి [illegible] (?) సహాయం చేయవలసిందిగ కోరినట్లు, [illegible] శ్రీ [illegible] గారు వ్రాస్తున్నారు.





రామా రాధాకృష్ణయ్యగారు, సూర్యాపేట; కుసుమంచి అప్పలరాజుగారు, అనకాపల్లి; ఆయుర్వేదిక్ యూనాని మెడికల్ స్టోర్సు, గుంటూరు; పిరుమళ్ల సుబ్బారావుగారు, పిడుగురాళ్ల.





సి జే షేత్,
బందరువీధి, మద్రాసు 1

బాపట్ల మున్సిపల్ ఎన్నికలు

8 మంది వెనుకబడిన జాతుల అభ్యర్థుల పోటీ

బాపట్ల, సెప్టెంబరు 3: ఈపట్టణ వెనుకబడినజాతుల సంఘ ప్రముఖ కార్యకర్తలు, మార్కెట్టువీథిలో రెడ్డి అండ్ సిల్లి భవనంలో వేమవరపు వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతన సమావేశమై, సంఘంతరపున 8 మంది అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికలలో పోటీకి నిలబెట్టుటకు తీర్మానించారు. ఎన్నికల ఆఫీసును పెట్టుటకుకూడా నిశ్చయించారు.

మున్సిపలు ఎన్నికలను గురించి జరిగినచర్చలో, బాపట్ల వెంకయ్య, దర్శి భావనారాయణ, ద్రోణాదుల సుబ్బారావు మొదలగువారు పాల్గొన్నారు. అభ్యర్థుల విజయానికి అందరూ తోడ్పడవలసిందిగా, అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు.

నందికొండ, పులిచింతల ప్రాజెక్టులను పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిందిగా ప్లానింగ్ కమిటీవారు శిఫార్సు చేసినందుకు సంతోషం వెల్లడిస్తూ, యీ సిఫార్సులను ఆమోదించి అమలు జరుపునట్లు చేయుటకు ఆంధ్రప్రజలు మద్రాసుప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, మాగాణీసాగుకుపయోగపడే బంజరు భూములను బీదలకు ఉచితంగా ఇవ్వాలని మద్రాసుప్రభుత్వాన్ని కోరుతూ, మరికొన్ని తీర్మానాలు చేశారు ఒ. వి.

కాఫీ ధరల పెరుగుదల

ప్రభుత్వం గమనిస్తూవుందని వాణిజ్యమంత్రి ప్రకటన

మదరాసు, సెప్టెంబరు 4: విశేషంగా పెరిగిపోతున్న కాఫీ ధరల సమస్యనుగూర్చి ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని యూనియన్ వాణిజ్య మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు యీ సాయంత్రం పాలి మాంబళము వినాయకుల సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

ప్రతి సంవత్సరం కాఫీ గింజల ఉత్పత్తి పెరుగుతూనే ఉన్నప్పటికీ దానితోపాటు ధరలుకూడా హెచ్చుతూనే ఉన్నదనియూ కొన్ని సంవత్సరాలకు ముందు ఉండిన ధరలతో యిప్పటి ధరలను పోల్చిచే నాలుగురెట్లు పెరిగియున్నదని వారుచెప్పారు. ఈ పెరుగుదలకు కారణం కాఫీగింజలను వేలంవేసే పద్ధతియే అయియున్నదనియు శాసనంద్వారా ఆ పద్ధతిని మార్పించి వినియోగదార్లకు తృప్తి పరచడం సాధ్యమైనప్పటికిని మరో వైపు ఉత్పత్తిదార్లు తమ శ్రమకు తగినసరి లభ్యంలేకపోవునని గోల పెట్టడం ...

ఈసభకు శ్రీ సి. ఆర్. రామస్వామిగారు అధ్యక్షతవహించారు. మాంబళం వాస్తవ్యులు మంత్రిగారికి ఒక స్వాగతపత్రం సమర్పించారు.

వివేకానంద కాలేజి ఆంధ్ర వాఙ్మయసమితి

మదరాసు, సెప్టెంబర్ 1: మదరాసు వివేకానందకాలేజీ ఆంధ్రవాఙ్మయసభ యీరోజు సాయంత్రం 4-30 గంటలకు కాలేజీ ఆవరణయందు జరిగినది. ఆసభకు శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు ఆహ్వానింపబడినారు. ఆ సభకు కాలేజీ ప్రొఫెసరుగారైన శ్రీ భక్తవత్సలంగారు అధ్యక్షత వహించారు. కృష్ణశాస్త్రిగారు మాట్లాడుతూ ఆంధ్ర వాఙ్మయము అన్ని వాఙ్మయముల కంటె గొప్పదని, దానియందు యిప్పుడు కొంతమంది అశ్రద్ధ చూపుచున్నారని, మన వాఙ్మయమును యింకనూ వృద్ధిలోకి తీసుకొని రావలసినబాధ్యత సభికు లందరిపైనా ఉన్నదని శ్రీ కృష్ణశాస్త్రిగారు ఉద్ఘాటించారు. కార్యదర్శి వందనములతో సభ ముగిసింది.

ప్రతి గ్రామంలో చౌక డిపోలు పెట్టించాలి

ప. గోదావరిజిల్లా వ్యవసాయ కూలీ కాంగ్రెసు విజ్ఞప్తి

ఏలూరు, సెప్టెంబరు 1: పశ్చిమ గోదావరిజిల్లా వ్యవసాయకూలీ కాంగ్రెసు కార్యవర్గంవారు క్రితం వారం, మార్కయ్య హరిజన బాలుర వసతి గృహంలో, వక్కా చినవెంకయ్యగారి అధ్యక్షతన సమావేశమై, ప్రతి గ్రామంలోనూ చౌకడిపోలు పెట్టించి కష్టజీవులకు 12 ఔన్సుల బియ్యం యిప్పించాలని ప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానించారు. జిల్లా వ్యవసాయకూలీ కాంగ్రెసుకు, 500/-లు యిప్పించాలని జిల్లా కాంగ్రెసు సంఘాన్ని అర్థించారు. అధ్యక్షులు వక్కా చినవెంకయ్య ...

సహకార సంస్థలకు లైసెన్సు లివ్వాలని జిల్లా కాంగ్రెసు కార్యదర్శి విజ్ఞప్తి

తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ యం. వి. యస్. సుబ్బరాజుగారు యీ క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు.

... బ్డాయి. సహకార సంస్థలను పూర్తిగా నిర్లక్ష్యం చేసినారు. ఉదాహరణకు రాజోలు తాలూకాలో 46 చౌక డిపోలు తెరువబడ్డాయి. అందులో సహకార సంస్థలకు యిచ్చిన లైసెన్సులు మూడు నాలుగు మాత్రమే. అదీగాక చాలినన్ని చౌక డిపోలకుకూడా తాలూకా అధికారులు లైసెన్సులు మంజూరు చేయలేదు. కొన్ని ప్రదేశాలలో, మూడు, నాలుగు గ్రామాలకు ఒక్క చౌకడిపో తెరువబడినది. ఈ డిపోలకు పర్మిటుమీద యిస్తున్న బియ్యం కూడా ఆ ప్రాంతంలో కొను గోలుదార్లకు అవసరానికి సరిపడునంతగా వుండుటలేదు. యీ కారణముల వల్ల చౌక డిపోలు తెరువబడినా పరిస్థితి పూర్తిగా అదుపులోనికి రాలేదు. కనుక వెంటనే ప్రతిగ్రామంలోను చౌక డిపోలు తెరవాలని కోరుచున్నాము. ఈ డిపోలకు ఆ గ్రామంలోని కొనుగోలుదార్లకు 8 ఔన్సుల చొప్పున అవసరమైన సరకు పూర్తిగా సప్లయి చేయాలి. క్రొత్తగా తెరిచే డిపోలకు లైసెన్సులు పూర్తిగా సహకార సంస్థ...

... లకే యివ్వాలి. పై విషయాలు స్మరింపబడినాడు జిల్లాలో ఆహార పరిస్థితి పూర్తిగా చక్కబడగలదని తాలూకా అధికార్లు స్మరించడం అవుసరం.

తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ తీర్మానాలు

కాకినాడ, సెప్టెంబరు 1: తూర్పు గోదావరిజిల్లాలో జిల్లా అవసరాలకు చాలినంత ధాన్యం నిలవవుంది కనుక గ్రామస్థులు దూరగ్రామాలకు పోవలసిన ఇబ్బంది లేకుండా ప్రతి గ్రామంలోనూ చౌకడిపో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టరును కోరుతూ జిల్లా కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీవారు నిన్నటి సమావేశంలో తీర్మానించారు.

మంగళగిరిలో చౌక డిపోల అవశ్యకత

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చేరితే రాయలసీమ జిల్లాలకే లాభం

వైస్‌ఛాన్సలర్ డా॥ వి. యస్. కృష్ణ అభిప్రాయం

రాజకీయ సమస్యగా మారినందుకు విచారం

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, సెప్టెంబరు 4: "విద్యావిషయంలో సర్కారు జిల్లాలలోను, రాయలసీమ జిల్లాలలోను ఒకేవిధమైన సమస్య లున్నవి. ముఖ్యంగా స్త్రీలకు కళాశాల విద్య విషయంలో యించుమించు ఒకేవిధమైన యిబ్బందిని ఎదుర్కొవలసియున్నది. ఈ రెండు ప్రాంతాలు ...

స్త్రీల కళాశాలల అవసరం

ఆంధ్రదేశంలో స్త్రీల కళాశాలలు ఎక్కువగా కావలెనని, ప్రస్తుతం గుంటూరులో ఒకటిమాత్రం ఉన్నదని, ఏలూరులో వచ్చేఏడాదికి రాగలదని ఆశిస్తున్నానని అన్నారు. నెల్లూరులోని కస్తూరిబా విద్యాలయాన్ని కళాశాలగా మార్చే ప్రయత్నాలు జరిగాయని, యింతవరకు ఫలించలేదని అన్నారు. విశాఖపట్టణంలో స్త్రీల కళాశాలను స్థాపించుటకు ఒక దాత కొంత మొత్తాన్ని విరాళం యిస్తానని వాగ్దానం చేశారు. కాని అదిచాలదు. యీ నాల్గు స్త్రీల కళాశాలలూ, నిర్వహింపబడుట చాల అవసరమని అన్నారు.

జిల్లా కొక కళాశాల చొప్పున ఉండాలని ప్రభుత్వ ఉద్దేశ్యమని, అయినా అది పరిపోదని, ఎంతోమంది విద్యార్థులు ప్రవేశంకొరకు నానాయిబ్బందులు పడుతున్నారని, యితరచోట్లకు గూడా వస్తున్నారని అన్నారు.

"రాయలసీమవారు మనతో కలిసినందున వచ్చేలాభమేమిటని ఒకరు ప్రశ్నించారు. దానివలన సర్కారు జిల్లాలవారికి లాభమేమీలేదు. పోగా మనవారి కొన్ని సౌకర్యాలు గూడా వదులుకొని వారికి సహాయపడగలము. దానివలన వారు నిజంగా లాభంపొందగలరు, యిది పూర్తిగా మనసుపట్టింపులకు సంబంధించిన విషయం." అని శ్రీ కృష్ణగారు అన్నారు.

విశ్వవిద్యాలయం వాల్తేరులో ఉండాలి

చదువుల విషయంలో దూరము లెక్కలోనిది కాదు. యింటర్ మీడియటు, డిగ్రీకోర్సులు స్వంత ప్రదేశాలలో చదువుకోవచ్చు. కాని ఆనర్సు, పోస్టు గ్రాడ్యుయేటు తరగతులకు ...

రాయలసీమ విశ్వవిద్యాలయం

"ఇది ఇట్లావుండగా రాయలసీమకు ప్రత్యేకంగా ఒక విశ్వవిద్యాలయం ఉండాలని ఒక కోరిక వచ్చింది. అది చాల మంచిదే. నా అభిప్రాయం ప్రకారం ఆంధ్రదేశంలో మూడు విశ్వ విద్యాలయాలు యుండవలెను. వానిలో ఒకటి రాయలసీమలో, ఇంకొకటి గుంటూరులో, మూడవది వాల్తేరులోనుండాలి. అయితే ప్రస్తుత ఆర్థికచిక్కుల వలన యిది సాధ్యముపడదనుకొను" అని అన్నారు.

యిటీవలనే కొందరు ఒక సూచన చేశారు. దాని ప్రకారం రాయలసీమ జిల్లాలు మద్రాసువిశ్వవిద్యాలయానికి, తమిళ జిల్లాలు అన్నీ అన్నామలై విశ్వవిద్యాలయానికి, సర్కారు జిల్లాలన్నీ ఆంధ్ర విశ్వవిద్యాలయానికీ కలపాలి. విశ్వవిద్యాలయం ప్రస్తుతం ఒక రాజకీయ సమస్యగా పరిణమించింది అని అన్నారు.

శ్రీ వుయ్యూరు కుమారరాజాగారు మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయానికి, ఆంధ్రరాష్ట్రసమస్యకు సన్నిహిత సంబంధం ఉన్నదని, ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారిగారు ప్రస్తుతం రాయలసీమ జిల్లాలు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చేరుటకు సమ్మతించకపోవచ్చునని అన్నారు.

కళాశాల ప్రిన్సిపాలు శ్రీ తాలి వేని సూర్యనారాయణ గారు వందనములు సమర్పించారు.

దీనికి పూర్వం కళాశాలలో శ్రీకృష్ణగారి గౌరవార్థం విందు జరిగింది.

ఢిల్లీకి నేపాల్ రాజు రాక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: నేపాలు రాజు మహారాజా త్రిభువన్ నేడు ఖట్మాండునుంచి విమానంలో ఇచ్చటికి వచ్చారు. ఖట్మాండులో వర్షాలుగా ఉన్నందువల్ల ఆయన విమానం అనుకున్నదానికంటే మూడుగంటలు ఆలస్యంగా ఢిల్లీ చేరింది.

విమానాశ్రయంలో మహారాజాను ప్రధాని నెహ్రూ, వివిధదేశాల రాయబార ప్రతినిధులు నేపాల్ రాయబారి జనరల్ విజయషంషేర్, ప్రభృతులు స్వాగతం ఇచ్చారు. ...

సివిల్ సప్లయి ట్రాన్స్‌పోర్టు సలహా సంఘం

పూనిమాంగాడులో మాతా శిశు సంరక్షణాలయం

గ్రామాభ్యుదయశాఖా మంత్రిచే ప్రారంభోత్సవం

తిరుత్తని, సెప్టెంబరు 4: నగరి గ్రామాభ్యుదయప్రాంతమునకు చెందిన తిరుత్తని తాలూకా పూనిమాంగాడు గ్రామములో క్రితం శనివారం మదరాసుప్రభుత్వ గ్రామాభ్యుదయశాఖా మంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావుగారు మాతాశిశు సంరక్షణాలయానికి ప్రారంభోత్సవం జరిపారు. ఈసందర్భంలో జరిగిన సభకు మదరాసుస్టేట్ డెప్యూటీస్పీకరు శ్రీ బి. భక్తవత్సలునాయుడుగారు అధ్యక్షత ...

తిరుత్తని తాలూకా పంచాయతీ బోర్డు అధ్యక్షుల సంఘం

... సంచిన తరువాత 1952-53 సంవత్సరాలకు ఈక్రింది కార్యవర్గముతో "తిరుత్తని తాలూకా పంచాయతీ బోర్డుల ప్రెసిడెంట్ల సంఘము"ను స్థాపించారు. శ్రీ టి. యం. తిరుమలపిళ్ళె గారు అధ్యక్షులు, శ్రీ అమ్మవారికుప్పం కణ్ణప్ప మొదలిగారు ఉపాధ్యక్షులు, శ్రీ వి. బి. నారాయణస్వామి నాయుడు గారు కార్యదర్శి, శ్రీయుతులు డి. కృష్ణమనాయుడు, ఎ. గోపాలనాయుడు, అశ్వరేవంతపురం ముత్తుస్వామిమొదలి, పి. నరసింహులునాయుడు, కె. రాఘవులునాయుడు, కె. కుట్టియప్ప మొదలి, బి. సుబ్రహ్మణ్యం సెట్టిగారలు కార్యవర్గ సభ్యులు. (స్వ. వి.)

బళ్ళారి చైర్మన్ చిత్రపటావిష్కారం

మంత్రి శంకర రెడ్డిగారి ప్రశంస

బళ్ళారి, సెప్టెంబరు 3: స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి యస్. శంకర రెడ్డిగారు, క్రితం శనివారం నాడు, బళ్ళారి చైర్మన్ ముండ్లూరి గంగప్ప ఎం. ఎల్. ఎ. గారి చిత్రపటమును కౌన్సిల్ హాలులో ఆవిష్కరిస్తు, గంగప్పగారి పలుకుబడిని ప్రశంసించారు. [గంగప్పగారు తెలుగువారు. ఇటీవల శాసనసభ ఎన్నికల సందర్భంలో, ద్విభాషా ప్రాంతమైన బళ్ళారి పట్టణంలో, భాషాస్పర్ధ తీవ్రమైనప్పటికీ గూడా, గంగప్ప గారు పెద్ద మెజారిటీతో గెలుపొందిన విషయం పాఠకులకు విదితమే.]

గంగప్పగారు రెండు దశాబ్దములుగా బళ్ళారి పురపాలక సంఘమున కౌన్సిలరుగాను, చైర్మన్‌గాను, చేసిన సేవను డి. యస్. హనుమంతరావుగారు కొనియాడుతూ, చిత్ర పటము ఆవిష్కరించ వలసిందిగా శంకర రెడ్డిగారిని కోరారు. ...

మొరాకా ప్రభృతుల విచారణ

దక్షిణాఫ్రికా మేజస్ట్రేటుకు ఆకాశరామన్న ఉత్తరాలు

జోహాన్సుబర్గ్, సెప్టెంబరు 4: కమ్యూనిజం నివారణ చట్టం క్రింద అరెస్టు చేయబడిన యూరోపియేతర నాయకుల కేసులను తాను విచారణ చేయటం ప్రారంభించింది లగాయతు తనను తుపాకులతో కాల్చి చంపుతామని బెదిరిస్తూ ఆకాశరామన్న ఉత్తరాలనేకం వచ్చాయనీ, కాని ఇట్టి బెదిరింపులకు తను వెరవక, పరిశుద్ధమైన అంతఃకరణతో తన విద్యుక్తధర్మాన్ని నిర్వహించగలననీ, జోహాన్సుబర్గు మేజిస్ట్రేట్ జె. హోవ్. ఎస్. జోహాన్సు కోర్టులో ఈ వేళ ఒక ప్రకటన చేశారు.

దక్షిణాఫ్రికా భారతీయకాంగ్రెస్ అధ్యక్షుడు డా॥ యూసఫ్ దాదూ, భారతీయ కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి ... అధ్యక్షుడు జె. ఎస్. మొరాకా లోనుగా 13 మంది యూరోపియేతర నాయకులను ఈమాజిస్ట్రేటు విచారణకు కమిట్ చేశాడు.

ప్రతికూలపక్ష నాయకుని ప్రకటన

ప్రెటోరియ సెప్టెంబరు 4: దక్షిణ ఆఫ్రికాలో శ్వేతేతర జాతుల వ్యవహారాన్ని పార్టీ సమస్యగా తీసుకుని వ్యవహరించేందుకు వీలు లేదని, ఈ సమస్య ఏ పార్టీకైనా కొరుకుడు పడనిదని, అందులో ముఖ్యంగా డా॥ మలాన్ యొక్క నేషనలిస్టు పార్టీకి అసలే కొరుకుడు పడదని దక్షిణ ఆఫ్రికా యునైటెడ్ పార్టీ నాయకుడు జాకోబస్ స్ట్రాస్ నేడొక ప్రకటన చేశారు.

దక్షిణ ఆఫ్రికాలో శ్వేత జాతుల భవిష్యత్తు అంతా గూడా ఈ సమస్య అపురూపమైన ఆధారపడి వుంది. అందువల్ల ఇదో ఆటబంతి అనుకొని వ్యవహరించడం అతి ప్రమాదంతో కూడిన విషయం అని ఆయన అన్నారు.

అయితే ఈయన శ్వేతేతరజాతుల సత్యాగ్రహాన్ని ఖండిస్తున్నారు. ... అందుకు మలాన్ ప్రభుత్వమే కారణం. అట్లాఅని ఈ ఉద్యమాన్ని నేను సమర్థించడం లేదు. ఖండిస్తున్నాను. అదీ కాక డా॥ మలాన్ స్వయంగా చట్టాలను ధిక్కరిస్తూ వుండగా శ్వేతేతరులను ఏ ముఖం పెట్టుకొని, చట్టబద్ధంగా వుండవలసిందని అనగడం సాధ్యమౌతుంది. ఇప్పుడు మలాన్ తాను చట్టబద్ధంగా ప్రవర్తించి, శ్వేతేతరులకు ఆదర్శప్రాయుడు కావడం మంచిది అని స్ట్రాస్ సూచించారు.

'నేటి రష్యా'

చర్చిల్‌తో రాధాకృష్ణన్ ఏకీభావం

కలకత్తా, సెప్టెంబరు 4: డా॥ రాధాకృష్ణన్ నేడిచ్చట కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూండగా ఒకసభ్యుడు ఆయనను రష్యాగురించి మీఅభిప్రాయంఏమిటి? ప్రశ్నించారు. దానికి రాధాకృష్ణన్ గారు, విన్‌స్టన్ చర్చిల్ హింజ్ ఆఫ్ ఫేట్ అనే గ్రంథంలో వ్రాసిన కొన్ని వాక్యాలను ఉదహరించి, తన అభిప్రాయాలకు ఆవాక్యాలు తూచినట్లు సరిపోతున్నాయనీ, వాటికి తాను చేర్చవలసింది మరి ఏమీలేదని సమాధానమిచ్చారు. "హింజ్ ఆఫ్ ఫేట్"లో నుంచి ఆయన ఉదహరించిన వాక్యాలివి: "పసిగుడ్డుగా వుండగా, ఏ దేశాన్ని నేను పట్టి పల్లార్చాలని చూశానో ఆరష్యా అదృష్టవశాన బ్రతికి బట్టగట్టి మనకీనాడు అండయై నిలువబట్టిగాని లేకపోతే ఈయుద్ధంలో మనం తప్పక ఓడిపోవలసిన వాళ్లమే. రష్యాలో ఇప్పుడు వున్న తరం మనుష్యులు తమ పసితనానికి జరిగిన అన్యాయాలు ప్రభుత్వం చేతిలో వారు పడిన హింసలు, అవస్థలూ అన్నీ మరిచిపోయారు. అందువల్లనే స్టాలిన్ అంటే వారికిప్పుడు ఇంత గాఢమైన భక్తి ప్రపత్తులు ఏర్పడుతున్నాయి."

కరాచీకి ప. పంజాబు ప్రధాన మంత్రి రాక

కరాచీ, సెప్టెంబరు 3: పాకిస్తాన్ ...

మదరాసు సోషల్ అండ్ కల్చరల్ క్లబ్బు

క్రీడారంగం:

ఇంగ్లాండు 11 గురితో ఇండియాక్రికెట్ మాచ్

హేస్టింగ్సు సెప్టెంబరు 4: ఇంగ్లాండు 11గురికి ఇండియా టీముకీ ఇక్కడ జరుగుతున్న ఫెస్టివల్ క్రికెట్ మాచ్ రెండోరోజున, నేను, ఇంగ్లాండు టీము 6 వికెట్ల నష్టానికి 257 పరుగులతో మొదటి ఇన్నింగ్సు డిక్లేర్ చేశారు. తర్వాత ఇండియా రెండో ఇన్నింగ్సు ప్రారంభించి ఆట అయిపోయేసరికి 5 వికెట్ల నష్టానికి 160 పరుగులు తీశారు.

ఇండో అమెరికన్ సాఫ్ట్ బాల్‌గేమ్ పోటీలు

రేడియో

ఆదివారం, సెప్టెంబరు 7 వ తేదీ

విజయవాడ

... 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-0 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 జగన్నాథపింగళే (గాత్రం) 7-45 విజ్ఞానానికి అడ్డదారులు గోపరాజు రామచంద్రరావు గారి ప్రసంగం 8 దాలిపర్తి పిచ్చిహరి నాదస్వరం 9 అంగ్లమున వార్తలు 9-15 ఎస్. జనార్దనరావు (గాత్రం) 9-30 చిత్రవాణి (రి) 9-45 శాస్త్రీయ సంగీతం (ఢిల్లీనుంచి రిలే).

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం 7-15 తమిళమున వార్తలు 7-30 ఉదయగానం 8 అంగ్లమున వార్తలు.

మ॥ 1 టి. యన్. త్యాగరాజన్ (గాత్రం) 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వార్తలు 1-50 గానమంజరి (రి) 2 తమిళమున వార్తలు 2-10 గానమాలిక (రి) 2-30 గీతికాగుచ్ఛం 3 కమలా కృష్ణమూర్తి (గాత్రం) 4 మేళరంగం చెండామేళం 4-15 శంకర దాసిమయ్య పురాణపఠనం (కన్నడం) 4-30 పాశ్చాత్య సంగీతం.

సా॥ 5-30 బోలాగం ఎ. కె. సాంబశివన్ (గాత్రం) 6 అంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం (అంగ్లమున) 6-15 కాంతిమతీశంకర నారాయణ్ (గాత్రం) 6-45 కె. పళని స్వామి ఓమవన్ 7-15 తమిళమున వా॥ 7-30 గీతమంజరి (రి) 7-45 మద్రాసు (బి) వలె 9 అంగ్లమున వార్తలు 9-15 ఆసియాఆర్థికాభివృద్ధి(అంగ్లప్రసంగం) 9-30 చిదంబర ఎస్. కృష్ణమూర్తి శెట్టియార్ (గాత్రం) 9-45 పాశ్చాత్య సంగీతం (రి).

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 ఉదయ సంగీతము 7-30 పిల్లల కార్యక్రమం (తమిళం) 8 మద్రాసు (ఎ) వలె.

మ॥ 1 మద్రాసు (ఎ) వలె 1-30 అంగ్లమున వా॥ 1-40 గానమంజరి (రి) 1-50 తెలుగున వా॥ 2 వేణువు నిలయ విద్వాంసుడు 2-15 ఆటవిడుపు 3 మదరాసు (ఎ) వలె 4 గానమాలిక (రి) 4-30 మద్రాసు (ఎ) వలె.

సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె 6-15 వీణ వేణువు (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగునవార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 మద్రాసు (ఎ) వలె 7-45 ఎస్. వరలక్ష్మి (గాత్రం) 8-15 వరహూరు ఎస్ ముత్తుస్వామి అయ్యర్ వయొలిన్ 9 మద్రాసు (ఎ) వలె, 9 45 శాస్త్రీయ సంగీతము (ఢిల్లీనుంచి రిలే)

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 ఆర్ స్వామినాథన్, 7-45 గానమంజరి, (రి), 8 అంగ్లమున వా॥, 8-15 భజన్, గీత్ : సంయోగితా హార్డీకర్, 8-25 ...

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 6

బంగారు-వెండి నేటిమధ్యాహ్నం 1 గంటకు ...

పెద్దనగుకు	రు.	155-0-0
"కదిరి"	రు.	160-0-0
... (50 1/2 వా.)		
ఎం ఎస్. (బ్రాండ్ దర్వా)	రు.	29-0-9
వి ఎస్. ఆర్. బ్రాండు	రు.	29-0-9
ఎస్.	రు.	28-12-9
ఎ.	రు.	28-12-9

ఆముదం

తిరువత్తూర్	రు.	370.0 0
వరసారావుపేట		నిలకడ

పంచదార

పుగలూర్	రు.	88-5-5
సామల్‌కోట	రు.	89-4 0
ప్యారి	రు.	87 2 10
కిర్లంపూడి	రు.	89-0-0

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St. Madras.